# రేపు బెండాలపాడుకు
# సీఎం రేవంత్ రెడ్డి రాక

- గృహప్రవేశ మహోత్సవానికి బెండాలపాడు రెడీ
- మంత్రి పొంగులేటి సూచనల మేరకు సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, తుంబూరు దయాకర్ రెడ్డి







**చంద్రుగొండ సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలోని బెండలపాడు గ్రామంలో ఈ నెల 3వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సభాస్థలిని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం పరిశీలించారు.
గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండ్లను పరిశీలించిన అనంతరం సభకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యంగా వర్షం పడిన సందర్భంలో ప్రజలు, విచ్చేసే అతిథులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.


# వరద, వర్ష ప్రభావిత పారిశుద్ధ్యంపై
# ప్రత్యేక దృష్టి సారించాలి

- భారీ వర్షాలతో జరిగిన నష్టంపై క్షేత్రస్థాయిలో సర్వేలు చేపట్టండి
- దెబ్బతిన్న కల్వర్టులు, వంతెనలు, రోడ్లు, విద్యుత్ లైన్ల పునఃనిర్మాణం తక్షణమే ప్రారంభించాలి
- దెబ్బతిన్న పేదల ఇండ్ల లెక్కతేల్చి పరిహారం అందేలా అధికారులు చొరవ తీసుకోవాలి
- నిర్వాసితులుగా మారిన కుటుంబాలకు సకల సౌకర్యాలతో పునరావాసం ఏర్పాటుకు చర్యలు చేపట్టండి
- ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే ఉపేక్షించేదిలేదు
- వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను హైదరాబాద్ నుంచి ఫోన్లో ఆదేశించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని



**కొత్తగూడెం సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** భారీ వర్షాలు, వరదల ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించాలని ప్రభుత్వ శాఖల అధికారులను కొత్తగూడెం శాసనసభ సభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశించారు. హైదరాబాద్ ఉన్న సోమవారం మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్, పంచాయతి, పొలిసు, రెవెన్యూ తదితర జిల్లా, డివిజన్ అధికారులను ఆదేశించారు. కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నియోజకవర్గంలోని పలు గ్రామాలు, బస్తీల్లోని అంతర్గత రహదారులు దెబ్బ తిన్నాయని తక్షణమే పుననిర్మాణం చేపట్టి పరిస్థితిని చక్కదిద్దాలని, దిబ్బతిన్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంబాలు ఏర్పాటు చేసి విద్యుత్తును పునరుద్దరించాలని సూచించారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని, ప్రత్యేక డ్రైవులు చేపట్టి ప్రజలు జబ్బులబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అవసరైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు చికిత్స అందించాలని ఇండ్లు కోల్పోయిన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు కృషిచేస్తానని, ప్రభుత్వం ద్వారా పరిహారం చెల్లించేవిధంగా అదేవిధంగా పంటల నష్టంపై సర్వే చేపట్టి నష్ట అంచనాను ప్రభుత్వానికి నివేదించడం ద్వారా బాధితుల్ని పరిహారం అందేవిధంగా చొరవ తీసుకోవాలని సూచించారు. నిర్వాసితులుగా మరిన్ని కుటుంబాలని తక్షణమే పునరావాసి కేంద్రాలు ఏర్పాటు చేసి సకలసౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.


# నవభూమి



## జిల్లా అనుబంధం

02 సెప్టెంబర్,2025 మంగళవారం పేజిలు:7

www.epaper.navabhoomi.in


## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ డైవర్షన్
# కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్



**కొత్తగూడెం సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** బుధవారం చంద్రుగొండ మండలంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలను చేపడుతున్నట్లు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఒక ప్రకటనను విడుదల చేశారు. విఎం బంజర నుండి చంద్రుగొండ మీదుగా కొత్తగూడెం వైపు వచ్చే వాహనాలు కల్లూరు, తల్లాడ, ఏన్కూరు మరియు జూలూరుపాడు మీదుగా కొత్తగూడెం చేరుకోవాలి. అదే విధంగా కొత్తగూడెం నుండి విఎం బంజర వైపు ప్రయాణించే వాహనదారులు జూలూరుపాడు, ఏన్కూరు, తల్లాడ మరియు కల్లూరు మీదుగా విఎం బంజర వైపు ప్రయాణించాలని కోరారు. ఇట్టి ట్రాఫిక్ డైవర్షన్ మూడవ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వాహనదారుల ప్రయాణానికి ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు తలెత్తకుండా, ట్రాఫిక్లో చిక్కుకోకుండా పోలీసులు చేపట్టే ట్రాఫిక్ డైవర్షన్ ను గమనించి ప్రజలు సహకరించాలని డిఎస్పీ ఈ సందర్భంగా కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులను
# సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాస రెడ్డి





**ఖమ్మం నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 1:** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తు లను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన పి. కావ్య తనకు కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకులంలో 7వ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ, లింగం బంజర గ్రామస్థులు గ్రామంలో గతం నుంచి ఉన్న రోడ్డును ట్రాక్టర్ ద్వారా దున్ని చెడగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, రోడ్డును తిరిగి ప్రజా ప్రయోజనార్థం నిర్మించి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం పార్శీబంధంకు చెందిన షేక్ ఆసియా తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామానికి చెందిన జి. సత్యనారాయణ పుట్టకోట చెరువు 50 ఎకరాల పాటు ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటూ చెరువు సుందరీకరణ, ఆధునీకరణ పనులు చేపట్టాలని దరఖాస్తు చేయగా కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తమ పంటలను నమోదు చేసుకోవాలి: ఏవో సాయి శివ



**ఎర్రుపాలెం, నవభూమి,సెప్టెంబర్ 1 :** మండల పరిధిలోని అన్నిగ్రామాల రైతులు తమ పంటల వివరాలను ఆయా గ్రామాల ఏఈఓలకు అందించాలని ఏఓ సాయిశివ తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ఆగస్టు 26వతారీకునుంచి మండలం లో పంట నమోదు కార్యక్రమం ప్రారంభించ బడినదని కావున రైతులందరూ కూడా తమ తమ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తమ పంటల వివరాలనున నమోదు చేయించు కోవాలన్నారు.అదేవిధంగాఈ సంవత్సరం డిజిటల్ క్రాప్ బుకింగ్ద్వారాపంటనమోదు చేయడం జరుగుతుందని వరి,పెసర,పత్తి ,మొదలగు పంటలను విక్రయించేటప్పుడు ఆన్లైన్ నమోదు తప్పనిసరి చేసినందున, పంటనమోదు అనేది రైతుభరోసాకి తప్ప నిసరి చేసినందున,రైతులందరూ కూడా తమ పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు.ఈపంటనమోదు ను ఈ నెల 25 లోపు రైతులందరూ చేయించుకోవాలని ఏవో సాయి శివ తెలిపారు.

# కారేపల్లిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

### కాంగ్రెస్‌తోనే బీసీలకు న్యాయం - బీసీ సంఘం నాయకులు




**కారేపల్లి, నవభూమి ,సెప్టెంబర్1:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నా హామీని అమలుకోసం అసెంబ్లీలో బీసీ బిల్లులు ప్రవేశపెట్టిని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞత తెల్పుతూ బీసీ సంఘాల నాయకులు సోమవారం కారేపల్లిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంపిణి చేశారు. ఈసందర్బంగా నాయకులు మాట్లాడుతూ బీసీలకు సముచిత స్ధానం దక్కాలని ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్నారని, దానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్నంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిఫలం అందించిందన్నారు. బీసీలు కాంగ్రెస్ వెన్నంటే ఉండి స్ధానిక ఎన్నికలలో మద్దతు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, గడ్డం వెంకటేశ్వర్లు, పెద్దబోయిన ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య, పోలగాని శ్రీనివాస్, బోళ్ల రమేష్, ముత్యాల సురేష్, గమిడి నరసింహారావు, అడప పుల్లారావు, కడారి ఉపేందర్, అనీఫ్, ఎండి యాకుబ్ పాషా, ఎస్కే పాష, పిట్టల వెంకటేశ్వర్లు, ఆదెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# రాకపోకలు బంద్

**ఖమ్మం క్రైం, నవభూమి సెప్టెంబరు 1:** దంసాలాపురం – బోనకల్ రహదారిపై వరద నీరు ప్రవహిస్తున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలు విడిచిపోయాయి. ప్రత్యామ్నాయ మార్గంలో వాహనాలను పోలీసులు మలిస్తున్నారు. ఈ క్రమంలో రాకపోకలకు అంతరాయం ఏర్పాడటంతో అర్బన్ ఇన్స్పెక్టర్ బానుప్రకాష్ తాత్కాలికంగా బారిగేట్స్ ఏర్పాటు చేసి పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు






# పత్తి చేనులను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

■ ఐటిడిఏ ముందు ధర్నా నిర్వహించిన న్యూడెమోక్రసీ








**భద్రాచలం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** చర్ల, దుమ్ముగూడెం ఇతర ప్రాంతాలలో చేతికొచ్చిన పత్తి చేను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారిని సస్పెండ్ చేయాలని, ఆదివాసీ మహిళలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, సాగు చేసుకుంటున్న భూములకి పట్టాలు ఇవ్వాలని కోరుతూ భద్రాచలం ఐటిడిఏ ముందు ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేసిన పంటతో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఐటీడీఏ పీవో రాహుల్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ధర్నా ను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గౌని నాగేశ్వరరావు,భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ చర్ల దుమ్ముగూడెం ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు సుమారు 30 సంవత్సరాలుగా గడ్డోరుగట్టు, మామిడిగూడెం లాంటి ప్రాంతాలలో వందలాది ఎకరాలలో వందలాది కుటుంబాలు సాగు చేసుకుంటున్నాయి.అట్టి భూములపై ఇప్పుడు వచ్చిన ఫారెస్ట్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి అనుకూలంగా వ్యవహరించడం లేదని, ఆదివాసీలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి చెప్పకుండా వాళ్ల పంటలను ధ్వంసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఫారెస్ట్ అధికార కండ్ల ముందే ఆదివాసీలు అట్టి భూములలో సాగు చేసుకుంటున్నారనీ అకస్మాత్తుగా ఫారెస్ట్ అధికారులు రాత్రికి రాత్రి పంట చేనులను ధ్వంసం చేసి చేతికొచ్చిన పంటని భూస్థాపితం చేశారని దీనితో అప్పులు తెచ్చి, ఆలు పుస్తెలు తాకట్టు పెట్టి పంట పెట్టుబడి పెట్టిన రైతులకు చావు తప్ప వేరే ఆధారం లేదని వారు అన్నారు.ఈ మధ్యకాలంలో కొత్తగా వచ్చిన ఫారెస్ట్ అధికారులు భూమిని పంపకం చేసుకోవాలని మేము చెప్పిన పంట వేయాలని జాతి వివక్షత తో వ్యవహరిస్తూ ఆదివాసులను కించపరుస్తున్న ఫారెస్ట్ అధికారులని విధుల నుండి తొలగించాలని వారి డిమాండ్ చేశారు.అటవీ హక్కుల చట్టం 1/70 యాక్ట్ పిసా యాక్టు లాంటి చట్టాలు ఉన్న పేరుకు మాత్రమే వాటిని పెట్టి ఫారెస్ట్ అధికారులు ఏజెన్సీలలో పెత్తనం చాలా ఇస్తున్నారని వారన్నారు. ఆదివాసులను అక్రమంగా వేధిస్తూ కేసులు నమోదు చేస్తున్నారని ఆదివాసీలను అడవుల నుండి గెంటి వేయడం కోసం ఫారెస్ట్ అధికారులు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు తక్షణమే పంటలను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై జాతి వివక్షతో వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులపై మహిళలపై కేసులను పెట్టిన ఫారెస్ట్ అధికారులపై కేసులు నమోదు చేసి సస్పెండ్ చేయాలని కోరారు. పిఓ మాట్లాడుతూ చర్చలుజరిపీ సమస్యను పరిష్కరిద్దామని హామీ ఇచ్చారు. ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు సూర్యకాంతం,కొండపనేని సత్యనారాయణ, కాక చంద్రయ్య. మట్ట నరసింహారావు కుంజ జోగారావు మీడియం భద్రయ్య సోడి రమణ పొంది కమల కనితి జయమ్మ మడకం సుక్కమ్మ సున్నం ఆదిలక్ష్మి మీడియం రాధా నష్టపోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు

# బాలికోన్నత పాఠశాలలో ప్రథమ ఉత్తీర్ణత పొందిన బాల బాలికలకు బ్యాడ్జిలని అందజేసిన సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి





**భద్రాచలం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** 2024 25 సంవత్సరానికి చెందిన విద్యార్థినులు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రథమ ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు బ్యాడ్జి పెట్టి అభినందనలు తెలిపిన సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి. ఉపాధ్యాయిని తోటమల్ల రమ మాట్లాడుతూ మా ఆహ్వానాన్ని మన్నించి మా బాలిక ఉన్నత పాఠశాలకు విచ్చేసిన మాధవ రెడ్డి కి పూల బొకేతో స్వాగతం పలుకుతూ వారు మా పాఠశాలకు గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఉన్నారు జెసిబి ప్రోక్లైన్ తో స్కూలు ఆవరణలో పరిశుభ్రం చేయడం అలాగే ఒక బీరువాని ఆఫీస్ నిమిత్తంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారి సహాయ సహకారాలు అందించడం మాకు ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు ఈ రోజున పృథ్వి అనే స్టూడెంట్ నేషనల్ స్పోర్ట్స్ లో వెళ్లడం కొరకు మాధవ రెడ్డి వంతుగా మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. గాదె మాధవ రెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ కలాం చెప్పినట్లు కలలు కనండి సాకారం చేసుకోండి అనే నినాదంతో మీరు ఎంతో కష్టపడి చదివి ఉన్నతమైన స్థితికి వెళ్లాలని చదువుతోపాటుగా ఆటపాటల్లో పాల్గొనాలని ఇక్కడ విద్యని బోధించే అటువంటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎంతో సంస్కారమంతైన విద్యని నేర్పిస్తుండటం విద్యార్థుల అదృష్టమని అన్నారు అలాగే విద్యార్థులు కూడా ఎంతో క్రమశిక్షణతోనే చదువుకొని ఉన్నతమైన శిఖరాలకి ఎదగాలని కోరారు రాబోవు కాలంలో మీరందరూ కూడా ఆ స్థితికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ అభినందిస్తూ ఇక్కడ పని చేసే ప్రతి ఉపాధ్యాయులకి నేను అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని తోటమల్ల రమ గాదె మాధవరెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్







**ఖమ్మం క్రైం, నవభూమి సెప్టెంబర్ 1:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పోలీస్ ఫ్యామిలీ క్వార్టర్స్ లో పోలీస్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకున్న అన్నదాన కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. ముందుగా పోలీస్ కుటుంబాలు ఏర్పాటు చేసుకున్న గణేష్ మండపంలోని స్వామి వారిని పోలీస్ అధికారులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ పోలీసు సిబ్బందికి, పోలీస్ కుటుంబాలకు భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో అడిషనల్ ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, టౌన్ ఏసీపీ రమణమూర్తి, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఎస్బి ఏసీపీ మహేష్, ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, సిఐ లు రాజిరెడ్డి, కరుణాకర్, రామకృష్ణ, ఆర్ఐ లు కామరాజు, శ్రీశైలం, సాంబశివరావు, సురేష్ పాల్గొన్నారు

## పెద్ద గోపవరం సొసైటీలో కొత్త రుణాలు పంపిణీ చేసిన చైర్మన్ అక్కిరెడ్డి

**ఎర్రుపాలెం,నవభూమి,సెప్టెంబర్1:** మండల పరిధిలోని పెద్ద గోపవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ సభ్యులకు చెర్మన్ శీలం అక్కిరెడ్డి, బ్యాంకు మేనేజర్ దివ్యలు సోమవారం రుణాలను అందించారు. సొసైటీలో ఉన్న రైతులపాత అప్పును కట్టించుకొని కొత్తగా 93 మంది సభ్యులకు గాను 69 లక్షలు 30వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వీరరెడ్డి, సూపర్ వైజాగ్ సుధాకర్, యుగంధర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ముంపు సమస్యకు శాశ్వతంగా పరిష్కరించండి

- నష్టపోయిన పేదలకు పరిహారం, పునరావాసం కల్పించాలి
- ధ్వంసమైన రోడ్లు, డ్రైన్ల పునర్నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ క సాబీర్ పాషా
- వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సిపిఐ ప్రతినిధుల బృందం







**కొత్తగూడెం సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం కార్పొరేషన్, పరిసర ప్రాంతాల్లో ముంపుకు గురైవుతున్న ప్రాంతాలను గుర్తించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అధికారులను కోరారు. భారీ వర్షాలతో ముంపుకుగురైన ఎస్ సి బి నగర్, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో సోమవారం సిపిఐ ప్రతినిధిబృందం పర్యటించింది. బాధిత ప్రజలను కలుసుకొని జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారుల సమాచారం ఇచ్చి ప్రభావిత ప్రాంతాలకు రప్పించి పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ భారీవర్షాలతో అంతర్గ రోడ్లు, డ్రైన్లు, విద్యుత్ స్తంబాలు, కల్వర్టులు దెబ్బతిన్నాయని, దీంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని, వర్షాలు కొనసాగితే మరింత ప్రమాదం పరిస్థితులు నెలకొంటాయని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి యుద్ధ ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు చేపట్టాలని, పునః నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఇండ్లు కోల్పోయిన పేదలకు నష్టపరిహారం, ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచివుందని తక్షణమే వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి నిధ్యం అందించాలని కోరారు. సమస్యను స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని దృష్టికి తీసుకెళ్లామని, అత్యవస నిధులు మంజూరు చేయించి ముంపుసమస్యని పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారన్నారు. పాతకొత్తగూడెం – పెనుబల్లి బ్రిడ్జిని సందర్శించి ప్రమాదకర పరిస్థితులను పరిశీలించారు. కూనంనేని కృషితో పెనుబల్లి బ్రిడ్జి నిర్మాణానికి ఇటీవల రూ.6.50కోట్లు సిఆర్ఆర్ మంజూరయ్యాయని, అక్టోబర్లో పనులు ప్రారంభం అవుతాయని, వచ్చే వర్షాకాలం నాటికి పనులు పూర్తయి పెనుబల్లి బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిస్కారం లభిస్తుందన్నారు. ప్రతినిధిబృందం సాబీర్ పాషా వెంట నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, సందెబోయిన శ్రీనివాస్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించిన
- అదనపు కలెక్టర్లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాస రెడ్డి







**ఖమ్మం నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 1:** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తు లను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన పి. కావ్య తనకు కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకులంలో 7వ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ, లింగం బంజర గ్రామస్థులు గ్రామంలో గతం నుంచి ఉన్న రోడ్డును ట్రాక్టర్ ద్వారా దున్ని చెడగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, రోడ్డును తిరిగి ప్రజా ప్రయోజనార్థం నిర్మించి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఖమ్మం పార్శీబంధంకు చెందిన షేక్ ఆసియా తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామానికి చెందిన జి. సత్యనారాయణ పుట్టకోట చెరువు 50 ఎకరాల పాటు ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటూ చెరువు సుందరీకరణ, ఆధునీకరణ పనులు చేపట్టాలని దరఖాస్తు చేయగా కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరదల వలన ఉపాధి కోల్పోతున్న మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలి

## సిపిఎం నాయకులు ఎంబీ నర్సారెడ్డి, గడ్డం స్వామి

**కొత్తగూడెం సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** గోదావరి వరదల కారణంగా ఉపాధి కోల్పోతున్న మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో కు వినతి పత్రం ఇచ్చారు. భద్రాచలం పట్టణం కంబాలపాడు ప్రాంతంలో నివాసం ఉంటున్న మత్స్యకారులు చేపల వేటే జీవనాధారంగా జీవిస్తున్నారని గత మూడు నెలలుగా గోదావరి వరదలు కారణంగా చేపల వేట సాధ్యం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అన్నారు. మత్స్యకారుల కుటుంబాలలోని మగవారు చేపల వేటకు వెళ్లిన మహిళలు గోదారి ఒడ్డున చిన్న చిన్న షాపులు పెట్టుకొని కొబ్బరికాయలు హారతి దీపాలు ఇతర పూజా సామాగ్రి అమ్ముకొని జీవనం సాగిస్తున్నారని అన్నారు. గత మూడు నెలలుగా గోదావరి వరదలు రావడంతో గోదావరి ఒడ్డున చిరు వ్యాపారం చేసుకుంటున్న మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి షాపులు ముంపు గురవుతూ ఉండడంతో తరచూ షాపులను ఒడ్డుకు తీసుకొని వెళ్లి వరదలు తగ్గిన తర్వాత తిరిగి షాపులు వద్ద క్రింద పెట్టుకొని అమ్ముకోవడం జరుగుతుందని, వరదలు రావడంతో వ్యాపారాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఒకపక్క చేపల వేట లేక, మరోపక్క, వ్యాపారాలు నడవక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, మత్స్యకారుల కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, మత్స్యకారుల కుటుంబాలు శ్రీను, రమణ, గంగా, స్వరూప, సుధా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వైరా బ్రిడ్జిపై బస్సు-లారీ ఢీ





**తల్లాడ, నవభూమి, సెప్టెంబర్ 1:** వైరా బ్రిడ్జిపై బస్సు లారీ ఢీకొన్నాయి. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా తల్లాడ ఎస్సై ముందస్తు చర్యగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండాలని ఉద్దేశంతోటి వెహికల్స్ ని తల్లాడ లో ఆపడం జరిగింది. ఈ విధంగా ఆపడం ద్వారా అక్కడ బ్రిడ్జి నుంచి యాక్సిడెంట్ వెహికల్స్ ని తొలగించడానికి వీలు కలుగుతుందని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ ఈ నిర్ణయం తీసుకున్నారు.

# ఆర్‌టిఐ కమిషనర్‌ను కలిసిన జనగం కోటేశ్వరరావు



**ఇల్లెందు రూరల్ సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ గా నియమితులైన పీవీ శ్రీనివాసరావు ను మొదటి సారిగా హైదరాబాద్ లోని కమీషన్ కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలసి శాలువ కప్పి సత్కరించారు. గతంలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘం లో కలసి పనిచేశాం, మంచి మిత్రుడు, స్నేహశీలి, మృదుభాసి, ఇల్లందు ఏరియాకు పి డి ఎస్ యు ఇంచార్జ్ గా ఉండి ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విద్యార్థి సంఘ ఎన్నికల లో నన్ను కళాశాల ప్రధాన కార్యదర్శి (జనరల్ సెక్రెటరీ)గా ఎన్నిక కావడానికి పీవీ శ్రీనివాసరావు కూడా ప్రధాన పాత్ర పోషించారని ఈ సందర్భంగా జనగం కోటేశ్వరరావు గుర్తు చేశారు.

# భారీ వర్షాలతో అష్ట దిగ్బంధనంలో జూలురుపాడు

- అత్యధికంగా 69.6 మి.మీ.వర్షపాతం నమోదు
- 2 వారాలలో 3 సార్లు పొంగి పొర్లిన వాగులు
- లోతట్టు ప్రాంతాల పంటలు నష్టపోయిన రైతులు
- జనావాసల్లోకి నీరు చేరి అసౌకర్యానికి గురౌతున్న ప్రజలు







**జూలురుపాడు,సెప్టెంబర్ 01(నవభూమి ప్రతినిధి)–** సహజ సిద్ధంగా ఏర్పడిన కోట గోడలాంటి గుట్టల సమాహారం. వాటి పై నుంచి ప్రవహించే వాగులు, వంకలతో ప్రత్యేకత సంతరించుకున్న జూలురుపాడు మండల కేంద్రం చుట్టూ ఉన్న గ్రామాలకు రాకపోకలు సాగించాలంటే నలువైపుల వాగులు వంకలు దాటల్సిందే. జూలురుపాడు పాపకొల్లు,బేతాళపాడు పడమట నర్సాపురం మధ్య తుమ్మలవాగు, అన్నార్ పాడు,గుండ్ల రేవు మధ్య అలుగువాగు,మాచినేనిపేట వాగొడ్డు తండా,కాకర్ల నర్సాపురం మధ్య ఎదళ్ళ వాగు కాకర్ల అనంతారం మధ్య ఎర్ర చెరువు ప్రాజెక్ట్ అలుగు,జూలురుపాడు గుండెపుడి మధ్య ఊట వాగు వీటన్నిటిపై లెవల్,కాజ్ వే ద్వారా నిత్యం ప్రజలు మండల కేంద్రానికి రాక పోకలు సాగిస్తుంటారు. గత పది రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలకు కొన్ని వాగులు పొంగి రవాణకు అంతరాయం కలిగింది.లోతట్టు ప్రాంతాలలో నీరు నిలచి పంటలు దెబ్బతిన్నాయి. వినోబా నగర్ గ్రామంలో నివాస ప్రాంతాలలో నీరు నిలచి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. సోమవారం మండల పరిధిలోని 69.6 మి.మీ.వర్షపాతం నమోదైనట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి ప్రకటించారు. వర్షం తాకిడికి తెల్లవారుతూనే ఇంచుమించు అన్ని వాగులు పొంగి మండల కేంద్రం కొద్ది సేపు అష్ట దిగ్బంధనం లో చిక్కుకున్నది.కొన్ని ప్రయివేటు పాఠశాలలు సైతం సెలవు ప్రకటించారు.అప్రమత్తమైన మండల అధికార యంత్రాంగం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పర్యవేక్షణ చర్యలు చేపట్టారు. పొంగుతున్న వాగులు ప్రజలు దాటకుండ ట్రాక్టర్ లు అడ్డు పెట్టారు.ఈ సందర్భంగా ఎం పి డి ఓ రవి పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు.భారీ వర్షాల కారణంగా వాగులు పొంగి చెరువులు నిండు కుండలా మారాయని అన్ని గ్రామాలలో ప్రజలు వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామ కార్యదర్శులు శిథిల భవనాలు గుర్తించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రజలు పొలాల్లో ప్రమాదకరమైన విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని పిల్లలు చెరువుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని, రాబోయే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**చింతకాని, నవభూమి, సెప్టెంబర్ 1:** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పందిళ్ళపల్లి కాంగ్రెస్ నాయకులు ఇనుకుళ్ళ బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామ సిపిఎం కార్యదర్శి లింగం కోటేశ్వరరావు కు 60000 వేలు, బాల కళావతికి 27,500 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆర్థికంగా ఆదుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిదర్శనమని కొనియాడారు. అనారోగ్య బారిన పడిన ప్రజలకు గ్రామ కాంగ్రెస్ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిదారులకు నగదు అందడంలో సమర్థవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు లింగం కోటేశ్వరరావు, బాల కళావతిలు డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ శాఖామాత్యులు చెక్కులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు చల్లా వెంకటేశ్వర రెడ్డి, ఇనుకుళ్ళ నాగసురారెడ్డి, అలవాల వెంకట నరసయ్య, గ్రామస్తులు రొయ్యల వీరయ్య, బాల శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే తెల్లం, మాజీ ఎంపీ బాపురావులకు పాలాభిషేకం

- లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

**టేకులపల్లి సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి మండలం బోడు గ్రామంలో ఆదివాసుల హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధర్యంలో ఉద్యమ నాయకులైన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదిలాబాదు మాజీ ఎంపీ సోయం బాబురావులకు పాలాభిషేకం చేశారు. తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ కల్తి సత్యనారాయణ మాట్లాడుతూ, చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితాల నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో 2018 సంవత్సరంలో ఆధార సొసైటీ ఆధ్వర్యంలో కేసు వేయడం జరిగింది. దాని విచారణ త్వరగా చేపట్టాలని మాజీ ఎంపీ సోయం దాదా, భద్రాద్రి ఎమ్మెల్యే తెల్లం దొర ఇంప్లీడ్ పిటిషన్ వేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంకు నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 9వ తారీఖున బెంచ్ మీదికి వస్తుందని తెలిసి లంబాడి సామాజిక వర్గానికి నిద్ర పట్టట్లేదు, వీరి గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో కలపలేదని మేము సుప్రీంకోర్టును ఆశ్రయించడం జరిగింది. రాజ్యాంగంలో ఆర్టికల్ 342 చేర్చలేదని అడుగుతున్నాం. ఎక్కడ రాజ్యాంగంలో చేర్చారో చెప్పండి.



ఇంకోసారి ఎమ్మెల్యే వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబు రావులను అన్ పార్లమెంటు లాంగ్వేజ్ వాడితే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు, మహిళలు మాడే చంద్రశేఖర్, కుంజ సురేష్, మాడే సంజీవ్, పోదెం సతీష్, కుంజ సుకన్య, కుంజ సోమమ్మ, కుంజ కళావతి, కుంజ రుక్మిణి, పోదెం అంజలి, మాడే ప్రదీప్, కల్తీ చంద్రశేఖర్, కుంజ వెంకట్, మాడె లాలయ్య, కుంజ సాంబయ్య పాల్గొన్నారు.

## మున్నేరు వద్ద పోలీస్ బందోబస్తు



**ఖమ్మం క్రైం, నవభూమి, సెప్టెంబర్ 1:** ఖమ్మం మున్నేరు వరద పెరుగుతున్ననేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కాల్వవోడ్డు మున్నేరు వద్దకు ఎవరు రాకుండా స్థానిక ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్త్, వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు పర్యవేక్షిస్తున్నారు. ప్రజల అప్రమత్తంగా ఉండాలని అటుగా ఎవరు రాకుండా సిబ్బందిని ఆదేశించారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బస్టాండ్ సదుపాయం లేక ప్రయాణికుల అవస్థలు




**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్01-** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఖమ్మం నుంచి వరంగల్ వైపు వెళ్లే రహదారి పై నిత్యం వందలాది మంది ప్రయాణికులు వెళ్తుంటారు ఖమ్మం నుంచి వచ్చే బస్సులు తిరుమలాయపాలెంమండల కేంద్రం లో ఆగుతుంటాయి మండల కేంద్రంలో బస్టాండు లేకపోవడంతో ఆగాల్సిన బస్సులను బురదలోనే నిలుపుతున్నారు దీంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్టాండ్ సౌకర్యం లేక ఇబ్బందులు పాలవుతున్నామని ప్రజలు వారి ఆవేదన విన్నవిస్తూన్నారు. ఇట్టి విషయమై అధికారులు వెంటనే స్పందించి ప్రయాణం ప్రాంగణం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని అధికారులను ప్రయాణికులు కోరుతున్నారు.

## ఫిరోజ్‌గూడలో వినాయక నవరాత్రుల సందడి

**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 1:** వినాయక నవరాత్రి వేళ భక్తి శ్రద్ధలతో పూజలు కొనసాగుతున్నాయి. బాలానగర్ డివిజన్ ఫిరోజ్‌గూడ పరిధిలోని వై డబ్ల్యు ఏ (యూత్ వెల్ఫేర్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సోమవారం ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, మండపం వద్ద స్థానిక భక్తులతో కలసి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, శాంతి సమాధానాల కోసం ఇటువంటి పూజా కార్యక్రమాలు ఉపయుక్తమవుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.



## వర్తక సంఘం విఘ్నేశ్వరునికి
## 108 ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించిన భక్తులు








**పాల్వంచ సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిది:** వర్తక సంఘం ఆధ్వర్యంలో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకుంటున్న విఘ్నేశ్వర స్వామి వారి నవరాత్రులలో భాగంగా సోమవారం ఆరవ రోజు నాడు విఘ్నేశ్వర స్వామి వారికి 108 ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం 100 మందికి పైగా ఈ పూజలో పాల్గొని శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి అష్టోత్తరం,లలిత అమ్మవారి చాలీసా, మణిద్వీప వర్ణన లింగాష్టకం మొదలగు స్తోత్రాలతో వేద పండితులు నాని శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి చలవాది ప్రకాష్, గూడెపు శ్రీనివాస్, పెండ్యాల రోజాలక్ష్మి వర్తక సంఘం ఆధ్వర్యంలోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి పందిరి వద్ద భక్తిశ్రద్ధలతో సాంప్రదాయకంగా ఆచార పద్ధతులతో తొమ్మిది రోజులు చక్కటి పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ పూజా కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు దారా రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కే దయాకర్, ధీరజ్, పాల్గొని పాల్వంచ వర్తక సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు చాలా బాగా నిర్వహిస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో చలవాది రాజ్యలక్ష్మి, హరీష నాగ వంకదార ఇందిర,సునీత, అనిత, ఉమా, పద్మజ, మణి, మౌనిక, భారతి, సౌజన్య, దీప్తి, సుష్మ, చైతన్య, కళ్యాణి,తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించిన వ్యక్తులపై
## చట్టపరమైన చర్యలు చేపట్టాలి: సిపిఎం డిమాండ్

**ఎర్రుపాలెం,నవభూమి,సెప్టెంబర్ 1:** శిలాఫలకాలు,ప్రకృతి వనం,చెక్ డ్యామ్ తదితర ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు లు అధికారులను ప్రశ్నించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో 1972వ సంవత్సరం లో గూడూరు చంద్రారెడ్డి,మన్నే జానకి రామయ్య,కర్నాటి వెంకటరెడ్డి గ్రామ అభివృద్ధి కోసం,నివాస స్థలాల ఏర్పాటు కోసం సుమారు 35 ఎకరాలు భూదానం చేశారని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు,గ్రామ నాయకులు కామ్రేడ్ రామిశెట్టి పుల్లయ్య ఇళ్లస్థలాలు పంపిణీసందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.మీనవోలు గ్రామ స్థాపన ఆనవాళ్లు,గ్రామచరిత్ర ఆనవాళ్లు శిలా ఫలకంలో ఉన్నాయన్నారు.అంతటి ప్రాధాన్యత కలిగిన శిలాఫలకాన్ని ధ్వంసం చేసి సున్నం వెంకటేశ్వర్లు అనే వ్యక్తి స్థలాన్ని ఆక్రమించుకొని నూతన గృహ నిర్మాణం చేపట్టాడని విమర్శించారు. గ్రామ ఏర్పాటు చరిత్ర మూలాలకు సంబంధించిన శిలాఫలకాన్ని ధ్వంసం చేసినా అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంత మంది నాయకులు కావాలని అధికారంలో ఉన్న మమ్మల్ని ఎవరు ఏమిచేయరనే ఉద్దేశం తో పల్లె ప్రకృతి వనాన్ని,చెక్




డ్యామును ధ్వంసం చేసినా,ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ గ్రావెల్ తోలకాలతో కోట్ల రూపాయలు గడిస్తున్నా ప్రజాధనాన్ని దుర్నియోగంచేసినా అధికారులు నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు.పల్లె ప్రకృతి వనంకు రక్షణగా ఉన్న ఫెన్సింగ్ రాళ్లనుతొలగించితనసొంత అవసరాలకు వాడుకున్నా ప్రభుత్వ అధికారులు చర్య లు తీసుకోక పోవటం ఆంతర్యం ఏమిటో తెలపాలని ప్రశ్నించారు. ఎల్లప్పుడూ ఒకే పార్టీ అధికారంలో ఉండదని అధికారులు అధికారపార్టీకి తలవోగ్గకుండా స్వతంత్రం గా నీతినిజాయితీతో పనిచేయాలని లేని పక్షంలో ప్రజాఆగ్రహానికి గురవుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గొల్ల పూడి పెద్ద కోటేశ్వరరావు,షేక్ నాగులు మీరా,రామిశెట్టి సురేష్ పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని
## మద్యం దుకాణాన్ని ఆవాస ప్రాంతాలకి దూరంగా మార్చాలి




**తిరుమలయపాలెం నవభూమి సెప్టెంబర్ 01-** తిరుమలాయపాలెం మండల కేంద్రం లోని ఉన్న మద్యం దుకాణం ను ఆవాసాలకి సుదూర ప్రాంతాలకి పంపించాలని బి ఎస్ పి పాలేరు నియోజకవర్గం అధ్యక్షులు వెన్నబోయిన. రమేష్ యాదవ్, మండల కార్యదర్శి , కొమ్ము. పూలే , తిరుమలాయపాలెం మండలంలో ప్రజావాణి లో మండల అధికారులకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమం లో వెన్నబోయిన. రమేష్ మాట్లాడుతూ. మండల కేంద్రంలోని మద్యందుకాణం ఆవశాలకి మధ్యలో ఉండటం వలన ప్రజలకి ఇబ్బందికరంగా ఉన్నదని , ఆ ప్రక్కనే పిల్లలు చదువుకునే హాస్టల్ ఉన్నందున పిల్లలు బడికి పోయే దారి మద్యం షాపుకి ప్రక్కన్నే ఉన్నందున ఆ దారి పిల్లలు బడికి అటునుండి వెళ్ళితే దగ్గరగా ఉంటుంది కానీ అట్టి దారిని మూసేసి హాస్టల్ వెనక వైపు నుండి దారి పెట్టి పిల్లలను అటువైపుగా బడికి పంపిస్తున్న క్రమంలో అటు వైపు కోతుల బెడద ఉండి పిల్లలని బడికి పోకుండా అడ్డుకుంటున్నాయి పిల్లలు బిక్కు, బిక్కు మంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టు కొని వెళ్లే పరిస్థితి ఉన్నందున మండల అధికారులు ఇట్టి విషయం పై తక్షణమే చర్య తీసుకొని మద్యం దుకాణంని ఊరు బయటకి తరలించి పిల్లలకి జన ఆవాసాల ప్రక్కనుండి దారి తెరిచి పంపించాలని ఆప్రక్కనే హాస్పిటల్ కూడా ఉండటం వలన పేటెంట్ లకికూడా ఇబ్బందికి గురివుతున్నారు. అధికారులు గమనించగలరని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో మట్టే. నాగేశ్వర్రావు , పూలే, వెన్నబోయిన. రమేష్ పాల్గొన్నారు.

# వాగులో మునిగిన పంచాయతీ ట్రాక్టర్





**కొత్తగూడెం సెప్టెంబర్1 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం పంచాయతీ ట్రాక్టర్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వాగులో మునిగిపోయింది ఆదివారం తెల్లవారు ఝామున కురిసిన భారీ వర్షాల కారణంగా ముర్రేడు వాగు ఒక్కసారిగా పొంగడంతో పంచాయతీ ట్రాక్టర్ వరద నీటిలోనే ఉండిపోయింది. అసలే నిధులు లేక పంచాయితీలు నీరసించి ఉంటే హేమచంద్రపురం కు చెందిన పంచాయతీ ట్రాక్టర్ ను పంచాయతీ పనుల అనంతరం ట్రాక్టర్ ను పంచాయతీ కార్యాలయంలో పెట్టకుండా ముర్రేడు వాగు వద్ద ఎందుకు వదిలేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ట్రాక్టర్ నీళ్లలో మునిగిపోయిందని అధికారులపై పంచాయతీ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు ఈ రిపేరు ఖర్చు అంతా ఎవరు భరిస్తారు దీని కారకులపై చర్యలు తీసుకుంటారా అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలా జరిగింది అంటూ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటన జరిగినా అనంతరం జెసిబి పెట్టి ట్రాక్టర్ ను బయటకు తీసుకువచ్చి పంచాయతీ కార్యాలయం ముందు పెట్టడం కొసమెరుపు

# సవళ్ళగూడెం 1 అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవాలు

### ఘనంగా నిర్వహించిన అంగన్వాడి టీచర్ గద్దల నాగమణి



**అశ్వాపురం సెప్టెంబర్ 1 నవభూమి:** అశ్వాపురం మండలం ఐసిడిఎస్ బూర్గంపాడు ప్రాజెక్టు పరిధిలోని మల్లెల మడుగు సెక్టార్ సవళ్ళ గూడెం 1 అంగన్వాడి సెంటర్ లో సోమవారం పోషణ మహొత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సవళ్ళ గూడెం 1 అంగన్వాడి సెంటర్ లో ఐసీడీఎస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు పౌష్టికాహారంపై మిలేట్స్, ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, బెల్లం, పాలు, గుడ్లు, చేపలు, మాంసం ప్రతిరోజూ తినే ఆహారంలో సమతుల ఆహారం ఉండేలా చూసుకోవాలని అంగన్వాడి టీచర్ గద్దల నాగమణి వివరించారు. పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తల్లులందరికీ సరైన పోషకాహారం, సమతుల ఆహారం, చిరుధాన్యాలు, ఆకుకూరలు తీసుకోవాలని తెలియజేశారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పిల్లల పెరుగుదల కుంటు పడితే జరిగే అనర్ధాలు, తీవ్ర లోప పోషణకు సంబంధించి వివరాలను గర్భిణిలు, బాలింతలు, మహిళలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తల్లులు బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# యుఎస్‌కు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 1 :** అమెరికాలోని వాషింగ్టన్ సమీపాన ఉన్న లీస్ బర్గ్ వీఏలో జరుగుతున్న గ్లోబల్ మున్నూరుకాపు మహాసభ ప్రాంగణానికి చేరుకున్న సందర్భంగా ఎర్ర తివాచీ పర్చి ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాల అవగాహన కార్యక్రమం

### ■ జీఎస్టి విభాగానికి చెందిన సూపర్నెంట్ సుజిత్ రెడ్డి




**భద్రాచలం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయంప్రతిపత్తిలో ఈరోజు జీఎస్టీ విభాగానికి చెందిన సూపర్ రెండెంట్ జి.సుశాంత్ రెడ్డి కళాశాలకు విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులకు డిగ్రీ తర్వాత ఉండే కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. దీనిలో భాగంగా ఏ ఏ పరీక్షలకు ఏ ఏ అంశాలకు సంబంధించిన ప్రశ్నలు వస్తాయి వాటికై మనం ఎలా సంసిద్ధం అవ్వాలి. స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, ఇండియన్ ఫారెస్ట్, సర్వీస్, ఆల్




ఇండియన్ సర్వీస్ వంటి ఉద్యోగాల సంసిద్ధతకు ఎలాంటి పుస్తకాలను చదవాలి ఇలాంటి విషయాలను విపులంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే హవీలా మాట్లాడుతూ భద్రాచలం లాంటి మారుమూల ప్రాంతాల విద్యార్థిని విద్యార్థులు ఇలాంటి పరీక్షల్లో ఉత్తీర్ణులు అయితే అది కళాశాలకు కూడా గర్వకారణం అని ఆ దిశగా విద్యార్థులను ప్రయత్నించమని కోరారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ కపిల భారతి డిగ్రీ తో పాటే వివిధ రకాల పోటీ పరీక్షలకు కూడా ఇప్పటినుండే సంసిద్ధమవడం చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ హిమజ, టీఎస్ కేసి కన్వీనర్ డాక్టర్ నాగసమీరా, కామర్స్ అధ్యాపక బృందం పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేసారని తెలిపారు.

# గిరిజన రైతుల సమస్యలు పరిష్కరిస్తా

### ■ సబ్ కలెక్టర్ మ్రీనాల్ శ్రేష్ఠ

**భద్రాచలం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** ఏజెన్సీ ఏరియా పరిధిలో భూములు మరియు పంటలు సాగు చేసుకుంటున్న గిరిజనులు మరియు గిరిజన రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించి వారికి సత్వరమే న్యాయం జరిగేలా కృషి చేస్తానని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట అన్నారు. సోమవారం నాడు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు గిరిజనుల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ కార్యాలయం లోనీ తన చాంబర్లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన దరఖాస్తులు స్వీకరించి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను మరియు రికార్డులను పరిశీలించి తప్పనిసరిగా దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కరిస్తానని ఆయన అన్నారు. మణుగూరు మండలంకు చెందిన దుర్గ చిక్కుడు గుంట గ్రామానికి భూమికి సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని, పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన ఉషారాణి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించుట కొరకు, రామానుజవరం గ్రామానికి చెందిన నరసయ్య తన పొలం చుట్టూ కంచి వేశారని హద్దులు కొలిచి తన పొలం తనకు ఇప్పించుట కొరకు, కర్నే బాబురావు మణుగూరు ఓపెన్ కాస్ట్ లో తన భూమి తీసుకున్నారని తనకు తగిన న్యాయం చేయుట కొరకు, అశ్వాపురం మండలం చెందిన వీరయ్య తన



భూమికి కొత్త పట్టేదార్ పాస్ పుస్తకం ఇప్పించుట కొరకు, చర్ల మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన కనుమూరి తులసిదేవి తన భూమికి కొత్త పట్టేదారు పాసుపుస్తకం ఇప్పించుట కొరకు, భద్రాచలం మండలం చెందిన గార్లపాటి శాంతారావు తన తల్లిదండ్రులు భూమిని సాగు చేయనివ్వకుండా తనపై కేసులు పెడుతున్నారని తనకు తన భూమి ఇప్పించుట కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో రాజేంద్రనాథ్ మరియు దరఖాస్తుదారులు పాల్గొన్నారు

# కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారు

### ■ ఆది నుంచి కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది
### ■ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

**కొత్తగూడెం సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపుమేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనలతో సోమవారం కొత్తగూడెం ప్రగతి మైదానంలోని అమరవీరుల స్థూపం ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. అనంతరం సీతాలక్ష్మి మాట్లాడారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక పేరుతో గత ప్రభుత్వం పై కాంగ్రెస్ పార్టీ బురదజల్లే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై అసెంబ్లీలో చర్చకు పిలిచి మాజీ మంత్రి హరీష్ రావు సమాధానాలను పదేపదే అడ్డుకున్నారని తెలిపారు. ఘోష్ కమీషన్ నివేదిక వాస్తవాలకు దూరంగా ఉన్నాయని, అది కాంగ్రెస్ పార్టీ అనుకూలంగా సిద్ధం చేసుకున్న నివేదిక అని మండిపడ్డారు. తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం కోసం తొలి తెలంగాణ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని అన్నారు. తెలంగాణ కరువు ప్రాంతానికి నీరు అందించిన అపర భగీరథుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. అలాంటి అపర



భగీరథుడిని అప్రతిష్ట పాలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ శతవిధాల ప్రయత్నం చేస్తుందని చెప్పారు. ప్రాజెక్టుపై కనీస పరిజ్ఞానం లేని మంత్రులు అడ్డదిడ్డమైన ప్రశ్నలు వేస్తూ.. సభాకాలాన్ని వృధా చేసి సభను తప్పుదోవ పట్టించారని స్పష్టం చేశారు. రూ. 87 వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని అనడం వారి అజ్ఞానానికి నిదర్శనమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ప్రసాద్, తొగరు రాజశేఖర్, మునీర్, మాధవి, రామిళ్ళ మధు, పూర్ణచందర్ నాయక్, హనుమంతరావు, పోతురాజు రవి, రాజమౌళి, సాంబశివరావు, బి కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, షారుక్, రిజ్వాన్, యాకూబ్ పాషా, రెహమత్, ఆర్ శ్రీనివాస్, షణ్ముఖ సాయి, కాపు నవనీత్, హాసిఫ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూ హెచ్‌లో గణేష్ మండపాన్ని సందర్శించిన బండి రమేష్

### ఎన్ఎస్‌యూఐ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పూజలు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 1:** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూ హెచ్) క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బండి రమేష్ సోమవారం సందర్శించారు. ఈ మండపాన్ని యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, యూనివర్సిటీ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. వినాయక ఉత్సవాలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్), జేఎన్‌టీయూహెచ్ జేఏసీ ఛైర్మన్ బిక్షపతి, యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ ప్రెసిడెంట్ సన్నీ ఇమ్మాన్యూల్, ఇతర విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు

# గణేశ్ మండపాలను సందర్శించిన బండి రమేష్

### కూకట్‌పల్లిలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమ ప్రారంభం





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 1 :** టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌ఛార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ గారు సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని పలు గణేశ్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాలకు చేరుకున్న ఆయన, నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఇంద్రానగర్ రాజు కాలనీ, కూకట్ పల్లిలోని కొండపల్లి వద్ద గల గణేశుడికి స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు. అలాగే, ఈ కార్యక్రమాలను అద్భుతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను రమేష్ గారు అభినందించారు. స్వామివారి ఆశీస్సులతో దళిత భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ ప్రభుదయాల్

# ఘనంగా సన్మానం చేసిన శిష్యులు





**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 1 నవభూమి జిల్లా బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో, తెలంగాణ రాష్ట్రంలో ఏ ఉపాధ్యాయుడికి దక్కని అపూర్వ గౌరవం డాక్టర్ ప్రభుదయాల్ కి దక్కింది. ఆయన నేర్పిన చదువు పాటవాలతో ప్రయోజకులైన ఏజెన్సీ బిఇడి కాలేజ్ భద్రాచలం శిష్యులందరూ కలిసి అందరినీ ఆశ్చర్య పరుస్తూ అద్భుతమైన ప్రసంగాల మధ్య ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభు దయాల్ పదవీ విరమణ సన్మాన మహోత్సవంలో పాల్గొనడం మా అదృష్టమని ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, టిజిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అన్నారు. మా చిన్ననాటి గురువు అయినా ప్రభుదయాల్ ఆయన నేర్పిన జీవిత పాఠాలు మాకు ఎంత ఉపయోగపడ్డాయి. ఈ స్థాయిలో అన్ని రంగాలలో వేల మంది శిష్యులు ఉన్నామంటే కేవలం ప్రభుదయాల్ క్రమశిక్షణతోనే సాధ్యమైందన్ని అన్నారు. నేను రాష్ట్ర స్థాయిలో నాయకత్వం చేస్తున్నానంటే ఆయన నేర్పిన నాయకత్వ మెళుకువలే అని లక్ష్మన్ నాయక్ అన్నారు. ఆయన ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఎంఈఓ, ఎంపిడిఓ గా ఇంచార్జ్ చేసి పాలనదక్షుడు అయ్యారు. భద్రాచలం ఏజెన్సీ బిఇడి కాలేజ్ లో లెక్చరర్ గా, ప్రిన్సిపాల్ గా పని చేసి వేల మంది గిరిజన విద్యార్థుల జీవితాలతో వెలుగు నింపారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన చేసిన సేవలను గుర్తించి లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు ఇవ్వాలని కోరారు. ఆయన ఏ రోజు అవార్డ్ కోసం పరితపించలేదు. మా జీవిత%శీ%లో వెలుగు నింపడమే ఆయనకు వేల అవార్డ్స్ తో సమానం అంటుంటారు. అలాంటి గొప్ప మహోన్నమైన వ్యక్తిత్వం కలిగిన మా గురువు కి లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం సత్కరించాలని శిష్యుల తరుపున ఇదే మా విజ్ఞప్తి అని అన్నారు. అనంతరం శాలువాతో సత్కరించి, గజ మాల వేసి ఘన సన్మాన చేసిన ప్రియ శిష్యులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, టిజిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా రామకృష్ణ, డిఆర్ఓ బానోత్ శంకర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

**సమైక్యతా విలువలను చూపిన ఉపాధ్యాయులు**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తొమ్మిది ఐటీడీఏ ప్రాంతాలకు చెందిన ఆయా యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులంతా కొత్తగూడెం ఆనంద ఖని పాఠశాలలో సమావేశమై తమ సమైక్యతను చాటారు. ప్రస్తుత కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి, పూర్వ గిరిజన బీఈడీ కళాశాల భద్రాచలం ప్రిన్సిపాల్‌గా పని చేసిన డాక్టర్ ప్రభుదయాల్ పదవి విరమణ సందర్భంగా వీరంతా ఒకచోట చేరి ఉపాధ్యాయ వృత్తి మెలకువలను మరోసారి తమ పూర్వ గురువులైన డాక్టర్ ప్రభుదయాల్, ఉమామహేశ్వర రావు, సుధాకర్‌ల నుండి మరోసారి తెలుసుకున్నారు. గిరిజన బీఈడీ కళాశాలలో నాడు సుశిక్షితులై నేడు ఆయా ఐటీడీఏ ప్రాంతాల్లో ఉపాధ్యాయులుగా చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తున్నామన్నారు. తమ పూర్వ కుటుంబ స్థితి దయనీయంగా ఉండేదని, భద్రాచలం బిఇడి కళాశాలలో నాటి సిబ్బంది ప్రభుదయాల్, ఉమామహేశ్వర రావు, సుధాకర్ తదితరుల శిక్షణతో ఉత్తమ ర్యాంకులతో ఆయా డీఎస్సీల్లో ఉత్తీర్ణత సాధించి ఇప్పుడు ఆర్థికంగా నిలదొక్కుకుని ఉపాధ్యాయ వృత్తిని చక్కగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ గా అన్ని విద్యా విషయాలలో తోడ్పాటును ఇచ్చినందున కృతజ్ఞతలు తెలిపారు. శ్రీకాకుళం, పాడేరు, రంపచోడవరం,



శ్రీశైలం, ఏటూరునాగారం, ఉట్నూరు, భద్రాచలం ఐటిడిఏ ప్రాంతాలకు చెందిన గిరిజన ఉపాధ్యాయులు వందల సంఖ్యలో చేరి అప్పటి ప్రిన్సిపాల్, కొత్తగూడెం ఎంఈఓ పదవి విరమణ చేసిన సందర్భంగా వారి వారి అనుభవాలను పంచుకుంటూ ఈ స్థితిలో ఉండడానికి గిరిజన బిఇడి కళాశాలలో నాడు పొందిన శిక్షణ ప్రభావమేనని తెలుపుతూ డాక్టర్ ప్రభుదయాల్‌ను స్వచ్ఛందంగా, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు తారాసింగ్, మోహన్ రావు, నరేష్, నరసింహారావు, శంకర్, రిచ్చి లు పర్యవేక్షించారు. కాగా ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదనీ, భవిష్యత్తు నిర్మాణాన్ని నిర్ణయిస్తుందనీ అందుకే అంకితభావంతో, విలువలతో విధులను నిర్వర్తించాలని డాక్టర్ దయాల్ ఉద్బోధించారు. చిన్నారులు దేవతలతో సమానమంటూ వారి ఉన్నతికై కృషి చేయాలన్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ఆధ్వర్యంలో

# ఉచిత అల్పాహారం మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం ప్రారంభం

- ముఖ్య అతిథులుగా పిడి జిసిహెచ్ శివప్రసాద్,
- లైన్ లీడర్ ఎడవల్లి కృష్ణ, జడ్పీ కురిచేటి శ్రీనివాసులు

**అశ్వాపురం సెప్టెంబర్ 1 నవభూమి:** లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ఆధ్వర్యంలో సోమవారం అశ్వాపురం ప్రభుత్వ వైద్యశాల వద్ద పిడిజిసిహెచ్ శివప్రసాద్, లయన్ లీడర్ ఎడవెల్లి కృష్ణ, జెడ్సి కురిచేటి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఉచిత అల్పాహార మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హెల్త్ సెంటర్లో సుమారు 100 మంది రోగులు బంధువులకు బ్రెడ్స్, అరటి పండ్లు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజు ఉదయం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మరియు గ్రామాలలో వివిధ ప్రదేశాలలో ఉచిత అల్పాహారం పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామాలలో ఎవరైనా ఇంట్లో శుభకార్యం, పుట్టినరోజు, పెళ్లిరోజు జ్ఞాపకార్థ, వంటి కార్యక్రమాలను పురస్కరించుకొని మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమానికి సహాయం చేయవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మీరహుస్సేన్, మణుగూరు విజన్ ప్రెసిడెంట్ బి సురేష్, అశ్వాపురం కొత్త క్లబ్ ప్రెసిడెంట్ సింగం శ్రీధర్, అశ్వాపురం మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత తదితరులు పాల్గొన్నారు.





